కథానిక:

# జాలి గుండె



## శ్రీ కంచి వాసుదేవరావు

### 1

నీలాకాశము నల్లగా అయింది. యీదురుగాలి కొడ్తోంది. కప్పలు బెక బెకలాడుతున్నాయి. వర్ష పుజల్లు పడ్తోంది. కేశవులు చిరిగిన శాలువ కప్పుకుని మాసిన నవారుమంచముపైని కూర్చుని శూన్యములోకి ఏదో ఆలోచనగా చూస్తున్నాడు. వీధిలో వాననీళ్ల గుంటలోకి ఒక కప్ప వురికింది. అసలే బురదగావున్న నీళ్లు మరింత బురదయ్యాయి. కేశవులు ఎదురుగావున్న అరుగుమీద తల దాచుకోవడానికి ఒక జీర్ణవస్త్రములు దాల్చిన ఒక ముష్టివాడుని చూశాడు. పాపము అనుకున్నాడు నెరసినగడ్డాల్ని సవరించుకుంటూ "కొన్నాళ్ల క్రిందటివరకు నీపని యిలాగే వుండేదికదా!"ఎవరో అరచినట్లయింది. అవు ననుకున్నాడు. తన తొలిపాతికేళ్ల జీవితము గుర్తుకు వచ్చింది.

అప్పుడు

నెయ్యి నూనె మొగము చూడని రోజులని, నిరబిగిసిన పచ్చడి మెతుకులే పంచభక్ష్యపరమాన్నాలు అనుకున్న రోజులని, ఒకపూట, రెండుపూటలు, వారానికి మూడురోజులు పస్తున్న రోజులుని తను చూసాడు.

హేమంతఋతువులో చలికి గజగజ వణకుతూ కప్పుకోవడానికి దుప్పటి లేక బంతిలాగ ముడిచిపెట్టుకున్న రోజులని, చిరుగుబట్టలుతప్ప మంచిబట్టలు కట్టని రోజులను తను చూస్తాడు.

సొంత యిల్లు లేకపోగా అద్దెను యిచ్చుకోలేక ఒక పక్క కూలిపోతున్న గబ్బిలాల కొట్టులోను, పూరిగుడిసెలలోపున ఎవరి వీధి వసారాలో అయినా బాటసారిలాగ నిద్రపోయిన రోజులు వున్నాయి.

వారాలు చేసుకుంటూ, కలిగిన అమ్మ యిచ్చిన పాతబట్టలు కట్టుకుంటూ.. దయతల్చిన స్నేహితుడు ఎవరయినా చదువుకోడానికి రానిస్తే అదే అదృష్ట మనుకుని మామూలు దీపాలక్రింద చదువుకున్న రోజులు...అల్లా కాకపోతే మున్సిపల్ దీపాలక్రింద చదువుకున్న రోజులు వున్నాయి.

చేసుకొన్న పెళ్లాముని, ఆవిడ ముద్దు ముచ్చటలు తీర్చలేక "యిన్నాళ్లయింది కాపురానికి వచ్చి, ఒక చీరఅయినా కొని పెట్టారూ? పెళ్లాము ముద్దుముచ్చటలు తీర్చలేనివాళ్లు ఎందుకు పెళ్లి చేసుకోవాలి ?" అంటూ ఆవిడ సణుగుళ్లకి సాదింపులకి జవాబు చెప్పలేక క్రుంగిపోయిన రోజు లున్నాయి.

పుట్టిన తొలుచూరుపిల్లాడికి తల్లిపాలు లేకపోతే ఆవుపాలు, డబ్బా పాలు కొనడానికే కానీ పుట్టక పిల్లవాడ్ని మాడ్చినరోజులున్నాయి. పసికందుకి జబ్బవస్తే వైద్యసహాయము చేయించలేక దేవుడిమీద భారము వేసి, ఆ పిల్లవాణ్ణి పోగొట్టుకున్న రోజు వుంది.

బ్రతుకు తెరువుకోసము యిల్లిల్లు చెప్పులు అరిగేట్టు, కాదు కాళ్లు అరిగేట్టు ప్రయివేట్లు చెప్పతానంటూ తిరిగిన రోజులు...పొట్టకూటికోసము ఆత్మాభిమనమును ఒకమూలకు నెట్టి అడ్డమయినవాళ్ల కాళ్లు పట్టుకొని దేవులాడిన రోజులు వున్నాయి.

బ్రతుకుమీద విసుగూ విరక్తి కలిగి ఆత్మహత్య చేసుకొందామని ప్రయత్నించినరోజులూ, అదృష్టాల్ని నిందతల్ని తూలనాడిన రోజులూ వున్నాయి. కలిగినవాళ్లని చూసి యీర్ష్యపడిన రోజులు వున్నాయి. "నా బ్రతుకు నేను బతకకుండా యీ పెళ్లాముని ఎందుకు తెచ్చుకుని, దాని ముద్దుముచ్చటలు తీర్చలేకపోవాలి ? పుట్టిన పిల్లాడికి వైద్యసహాయము చేయలేక ఎందుకు బతుకుతున్నాను"అంటూ ఏడ్చేన రోజులు వున్నాయి.

లోక మనేది—"పూర్వజన్మలో పెట్టిపుట్టవద్దా ? పూర్వజన్మలో లేనిది యిపుడు రమ్మంటె ఎల్లా వస్తుంది ?"అని. లోకము భావించేది కేశవులికి తమ ఏవిధమయిన గౌరవమర్యాదలూ చూపించ నవసరము లేదని తమదగ్గరికి వారాలికి... చందాలకి వచ్చిన యీ కేశవులికి ఏవిధమయిన ఆత్మగౌరవ ముంటుందీ అని అనుకునేది లోకము. యీ జన్మలో ఏదైన దానధర్మములు చేస్తే మళ్లా జన్మంలో మంచిగతు లుంటాయని కేశవులికి లోకము దానముచేసేది. స్వార్థముతో దానము చేసేగాని, ఒక అభాగ్యుడ్ని వుద్ధరిద్దామన్న కుతూహలముతో కాదు. ఆ అభిప్రాయము వుండబట్టె లోకము కేశవులులాంటి అభాగ్యులను పైకెత్తడానికి చేసే దానముకన్న పేవుళ్లని వుద్ధరించడానికి చేసిన దానాలు ఎక్కువగా వుండేడము.

తాత్కాలికముగ కొద్దివాన తెరిపె యిచ్చింది. ఎదురుగుండా వున్న ముష్టివాడు వెళ్లిపోయాడు. నీళ్లను చిమ్ముకుంటూ ఒక మోటారుకారు అతని యింటిముందునుంచి చప్పుడు చేసుకుంటూ వెళ్లింది. ఆ చప్పుడికి కేశవులు అటు తిరిగాడు, అవును, మొన్న మొన్నటివరకు తను కారులో తిరిగిన వాడే ! మళ్లా అతని గత జీవితము గుర్తుకు వచ్చింది.

కాలచక్రము తిరిగింది. బళ్లు ఓడలు అయ్యాయి. ఓడలు బళ్లు అయ్యాయి.

కేశవులికి అదృష్టము కలసివచ్చింది. తను ముందర షేకుకంపెనీలో గుమాస్తాగా చేరి. యజమానిప్రాపకము సంపాదించి.. చివరకు యజమాని గతించగానే.. తానే సొంతముగా షేకుకంపెనీ పెట్టి...అందులో లాభాలు బాగా సంపాదించాడు.

ఆజీవితములో :

పిండివంటలతో భోజనముచేస్తూ...పట్టుదుకూలముసు కట్టూ...సుందరహర్మ్యలలో నివసిస్తూ ...కార్లలో తిరుగుతూ చలికాలములో కాశ్మీరశాలువలు కప్పుకుంటూ వారముకీకి వచ్చినవారికి పెట్టో.. యిళ్లలో వుండనుని కొందరికి చదువు చెప్పిస్తూ.. వీలయినంతి మందికి జీవనోపాధి కల్పిస్తూ గడిపాడు రోజులని.

ఆ రోజులలోలాగ పెళ్లాముని ఏడ్పించడమూ లేదు. ఆవిడ సణగడమూ లేదు. తన కుటుంబములో ఎవరికయినా కొద్ది పడిసముపడ్తే డాక్టర్లకి కబుర్లు వెళ్లేవి.

లోకముమటుకు సమయానుకూలముగా తన ముందుకు వచ్చి భజన మొదలెట్టేది. లోపల మటుకు కుళ్లుగా వుండేది. తమదగ్గర వారాలు చేసుకున్న ఒక ముష్టి వెధవ యిప్పుడు తమకే వారాలు పెట్టేట్టు వున్నాడు అని వాళ్ల బాధ. ఆ బాధ నలిగక్కుకోవడానికని మొగముమీద ఎక్కడా లేగు ఆ అదృష్టగీత......యింక ఎక్కడో వుందని చాటుగా అనేవాళ్లు. యిది కూడా పూర్వజన్మ సుకృతమని వాళ్లు మరచిపోయారు. తను దీనావస్థలో వున్నప్పుడు పూర్వజన్మలో పెట్టి పుట్టకద్దా అని వ్యాఖ్యానించినవారు యిప్పుడు అలాగే చెప్పుతుని ఎందుకు సమాధానపడరూ ? అని అనుకునేవాడు కేశవులు. తమకన్న తక్కువవాడు పైకి వెళ్లగానే ముందర పైనున్న వాళ్లు కుళ్లుతారు అని అనుకునేవాడు కేశవులు.

కేశవులికి ఆ రోజులలో విసుగూ, విరక్తి లేదు. అతను కూడా జీవితావసరములని మిన్నగా పొందుతున్నాడు.

### 2

మళ్లా ఆకాశము నూసుకువస్తోంది. కప్పల బెక బెక ఎక్కువవుతోంది. చుట్ట వెలిగించి మళ్లీ ఆలోచనలో పడ్డాడు.

తనయితే బాగా సంపాదించాడు కానీ నిలవ చేయలేకపోయాడు. కారణము అతను తన పూర్వపు కష్టదినాలని మర్చిపోలేకపోవడమే. తను ఒక చీకటికొట్టులోంచి వెలుగుమొగము చూడకుండ కొన్ని ఏళ్లు వుండి ఒక్కసారిగా వెలుతురులోకి వచ్చినట్టు లేమినుంచి కలిమిలోనికి ఒక్కసారిగా వచ్చాడు. స్వయముగా కష్టాలను అనుభవించినవాడు యింకొకరి కష్టాలను ఆగర్భశ్రీమంతులకన్న కష్టమంటేఏమిటో ఎఱుగనివారికన్నా బాగా అర్థముచేసుకోగలడు. బాగా సహాయము చేయగలడు కూడాను. కటిక దరిద్రుడు బాగా డబ్బున్నఆసామి అయినట్లయితే అతను లోభిగానైనా మారవచ్చు. లేకపోతే దుబారాకోరుగానే మారవచ్చు. డబ్బు అంటే ఏమిటో ఎఱుగక మొగము వాచియున్నవాడు కనుకనూ బీదజీవితానికి అలవాటుపడ్డవాడు కనుకనూ, అదనపు సౌకర్యాల అవసరము కలుగనివాడు లోభి అవుతాడు. లేనివాడు ఎల్లాగూ లేదు; వున్నవాడయినా ఎందుకు అనుభవించకపోవాలి అనుకునేవాడు దుబారాకోరు అవుతాడు.

తను రెండవరకముగా మారాడు. అతను దుబారాకోరు అయ్యాడు. కానీ తను స్వంతానికికన్న యితరులకి విచ్చలవిడిగా ఖర్చుపెట్టేవాడు.

దుర్భరమయిన లేములన అతనిజీవితము మారింది. యితరుల కష్టాలని గుర్తించి వారికి సానుభూతి సహకారాలు చూపించడమే ఆ మార్పు. తనది జాలిగుండె. యితరుల కష్టనష్టాలంటే అతని హృదయంలో జాలితో కాదు. సానుభూతితో నిండిపోయేది. తనను మర్చిపోయేవాడు. వారికి సహకారము యిచ్చేవాడు.

ఎక్కడ వున్నాసరే ఎవరయినా "బాబూ, తిండికి లేదు"అంటే చాలు, జేబులో ఎంతవుంటె అంతా యిచ్చేవాడు. ఎవరయినా "చలికాలము బాబయ్యా, బట్టలు లేవు"అంటే, వారికి బట్టలు యిచ్చేవాడు. "ఉండడానికి యిల్లులేదు బాబయ్యా, గంపెడు సంసార"మంటే ఎల్లాగో వాళ్లకి సహకారము యిచ్చేవాడు.

చదువుకోవడానికి ధనసహాయము చేయమని ఎవరైనా వస్తే తను వారికి పుస్తకాలు కొనిపెట్టేవాడు. జీతాలు కట్టేవాడు. బట్టలు యిచ్చి తిండి పెట్టేవాడు.

ఎవరయినా వుద్యోగముకోసము వస్తే వారికి జీవనోపాధి చూపించేవాడు. ఎవరయినా పెండికి జబ్బుగా వుండి, వైద్యసహాయము చేయించలేమంటే వారికి వైద్యసహాయము చేయించేవాడు. యింక వివాహాలమాట చెప్పనే అక్కరలేదు.

ఔషధము ఒక మోతాదులో పుచ్చుకుంటే రోగాన్ని పోగొట్టుంది. ఆ మోతాదే ఎక్కువవుతే రోగినే పోగొట్టుంది. సుగుణాలు దానము ధర్మము మొదలైనవి మోతాదు ప్రకారము కలిగివుంటే రాణిస్తాయి. అదే మోతాదు ఎక్కువవుతే అతని నాశనానికే దారితీస్తా యన్న విషయాల్ని తను గ్రహించలేకపోయాడు.

అతని స్నేహితులు బంధువులు తనతో వాదనకి వచ్చేవారు యీ దానము యింత చేటుగా పనికి రాదని. ముందరముందర ఏమవుతుందో గ్రహించుకోమని సలహాలు యిచ్చేవారు. తను వారి మాటలు పెడచెవిని పెట్టాడు. ఆ మాటలను నిర్లక్ష్యము చేశాడు. పైగా వారిని కసురుకునేవాడు. "యిప్పుడు పుట్టుకువచ్చిన అపేక్షలో నాకు సలహాలు మీ రేమీ యీయనక్కరలే దని కసురుకునేవాడు. వారి మనసుని కష్టపెట్టడానికి ఏమాత్రము సంకోచించేవాడు కాదు. కనుక అతనికి ఎవరూ సలహాలు చెప్పడము మాని వేశారు.

బీదతనము అతన్ని పెంకివాడుగా చేసింది. సాధారణముగా బీదతనము దీనుడుగా చేస్తుంది. కానీ తనకిమటుకు వేరయింది. తనకి ఎంత తోస్తే అంత. తన మాటకు ఎదురు ఎవరయినా చెప్తే సహించేవాడుకాదు.

కానీ తన జాలిగుండె తన నాశనానికి దారితీసింది. చాలమంది తన జాలిగుండెని తనమీదికే ప్రయోగించారు. అతని దగ్గరకు కల్లాబొల్లి ఏడ్పులతో వచ్చేవారు—తిండికి లేదని, బట్టకు లేదని. తన మట్టూ చేరి దానకర్ణుడని, యింద్రుడని, చంద్రుడని పొగిడేవాళ్లు.

నౌకర్లుకూడా అతన్ని మోసగించేవాళ్లు. అనుభవముమీద ఆ విషయాన్ని తను తెలుసుకోగల్గాడు. వాళ్లు అతని కళ్లలో కారము కొట్టడానికి ఏమాత్రము సంకోచించేవారుకాదు. తన యింట్లో వస్తువులు పోతూవుండేవి. తను ఎవర్నీ గదమాయించలేకపోయేవాడు. వస్తువు ఒకచోట, అనుమాన మొకచోట వుంటుంది. ఎందుకు అనవసరముగా, అన్యాయముగా ఒకరిని దండించి బాధించాలి; ఫలానివారు తీశారని తెలియకుండా మన జాగ్రత్త మనము పడాలి అని అనుకునేవాడు తను.

యీ బలహీనతను నౌకర్లు కనిపెట్టి నిర్భయంగా వస్తువులు తీసేవారు. కర్మము చాలక ఎవర్నయినా, అడుగుతే "మేమేం ఎఱుగము బాబూ! మీలాంటి ధర్మరాజుల కడ తీస్తే మేము పురుగులు పడి చావమా ?" అనే వాళ్లు, నౌకర్లని మాన్పిద్దాము అంటే "బాబూ, మీరు పెట్టిన దీపాన్ని మీరే ఆర్పేస్తారా ?" అంటూ పైపెచ్చు అనేవాళ్లు.

మోసగాళ్లకి దయ పాపభీతీవుండవు. తమకు అన్నముపెట్టినవారింటికే కన్నము పెడ్తారు. పళ్లను చెట్టుఎక్కి కోసుకునేవారికన్న కర్రలు పెట్టి రాళ్లు రువ్వి కోసుకునే వాళ్లు ఎక్కువేమో అని తను అనుకుంటూ వుండేవాడు. అవును; బెల్లము వుంది, చీమలు పట్టి ఆ బెల్లాన్ని గుల్ల చేయడము ఎంతసేపు జాగ్రత్తగా వుంచకపోతే ? పట్టిన చీమల్ని వదలించడము చాల కష్టము.

### 3

ఆకాశము నిర్మలముగా అక్కడక్కడ వుంది. కొద్దిగా సూర్యకాంతికూడ పడింది. కానీ మేఘాలుకూడా బాగ ఒక పక్కనుంచి వస్తున్నాయి. కేశవులు మళ్లా జీవితాన్ని నెమరువేసుకొంటున్నాడు.

అపుడు తనకు నలభై అయిదేళ్లు. పోయినవాడు పోగా యిపుడు అయిదుగురు పిల్లలు తనకు మొదట మొగపిల్లవాడు: తర్వాత వరుసగా యిద్దరు ఆడపిల్లలు; తర్వాత వరుసగా ఒక మగపిల్లవాడు,తర్వాత ఆడపిల్ల. పై యిద్దరు ఆడపిల్లలు పెద్దవాళ్లు వడమువలన వాళ్లకి పెళ్లి పేరంటాలు చేయవల్సిన అవసరము తనకు కల్గింది. యిప్పటి హిందూ సంఘంలో ఆడపిల్ల పెళ్లి అంటే ఎంతో కష్టము. కట్నాల డిమాండుకి ఆడపిల్లలను కన్న తండ్రులు తట్టుకోలేకున్నారు. కొంచెము స్థితిపరుడు, విద్యావంతుడు దొరకా

(18 వ పేజీ చూడుడు)

---

సాధారణముగా వాతావరణములోని ఈగాలి వలని ఇన్ని వుపయోగము లున్నవని రసాయన శాస్త్రజ్ఞులవల్లనే విదితము జేయుబడినది. కాన స్వభావసిద్ధముగా ఎందుకునూ పనికరాని, లేదా పనికిరానికని ఎంచబడిన ఎన్నో పదార్థములనుండి అనభజ్ఞులైన శాస్త్రవేత్తలమోఘములైన అనేక ఉపయోగకరములైన పదార్థములను నూతనపద్ధతులతో తయారుచేయుటలో ముందంజ వేయుచున్నారు. పరిశ్రమల నభివృద్ధినొందించుటకై. ఏదేశమయినను భాగ్యవంతము కావలెనన్న పరిశ్రమ అభివృద్ధి నొందవలె. పరిశ్రమ లభివృద్ధి నొందవలెనన్న రసాయన శాస్త్రమభివృద్ధి నొందవలె. కాన దేశాభ్యుదయానికి శాస్త్రజ్ఞు లెంతో ముఖ్యము.

# నాయీ బ్రాహ్మణులు - లోకాచారము

## శ్రీ పి. నాగభూషణం

బ్రాహ్మణ కర్మలని చెప్పబడు షట్కర్మలలో నొకటి దానము తీసికొనుట. దానికంటె నికృష్టమైనది బిక్షమెత్తుట. ఇప్పుడివి బ్రాహ్మణ శాఖ లన్నింటిలోను గలవు. భారతవర్షమున వేదమును బాగుగా పఠించి అర్థము చెప్పగల పండితులు వేయింటి కొక్కరైనను లేరనవచ్చును. చదివినవారే లేనపుడు చదివించెడివా రెచ్చట నుండి వత్తురు? సంధ్యావందనము యెట్లు చేయవలయునో, గాయత్రి యన నేమియో, ఎట్లు జపించవలయునో, వేయేల చివరకు సంకల్పమైన తిన్నగా పఠించుట తెలియనివారు సహితము దానములు వదలించుటలో, పుచ్చుకొనుటలో ముక్తహస్తు లగుచున్నారు. సర్వాధికారములు గలిగి సర్వమును పొందగలిగినటువంటి బ్రాహ్మణుల గతియే యిట్లుండ, యేనాడో పదదలితులయి దాస్యమను సంకెళ్లతో గట్టిగా బంధింపబడినటువంటి ఈ నాయీబ్రాహ్మణజాతిలో వేదాధ్యయనాదుల గాంచగోరుట ప్రాణరహితుని శరీరములో నాడిని పరీక్షించిన ట్లుండును. కాని ఈ నాయీబ్రాహ్మణజాతిలో బ్రాహ్మణ కర్మలయొక్క విశాలభవనభగ్నావశేషము, ఇప్పటికిని విద్యమానమైయున్నది. కాబట్టి నాయీబ్రాహ్మణు లనుట కవి చాలును. అదెద్దియన:

ఆర్యులు, హిందువులయొక్క షోడశ సంస్కారములలో అథవా యజ్ఞయాగాదిక్రతువులలో నాయీబ్రాహ్మణుడు ప్రవేశించని కర్మగాని, క్రతువుగాని లేదు. గుజరాతు, రాజపుత్రస్థానము మొదలగు ప్రదేశములలో జాతకర్మ సంస్కార సమయమున ప్రసవకార్యము నాయీబ్రాహ్మణుడే చేయించుచున్నాడు. ఈ యాచారము లేని ప్రదేశములందు నాయీబ్రాహ్మణుని యొక్క కత్తినైనను, ప్రసవించిన స్త్రీతల క్రింద నుంచుదురు. అచ్చటచ్చట ఈ నాయీబ్రాహ్మణునియొక్క కత్తితోనే బొడ్డును కోయుదురు. మరియు మాసంబాతిక గడిచిన పిమ్మట రూపాయిపావలా దక్షిణతో తిరిగి యా కత్తి నిచ్చివేయుదురు. పంజాబులో ప్రసూతిని 11 వ రోజున నిష్క్రమణ సంస్కార సిద్ధాంతానుసారము నాయీబ్రాహ్మణుడే శుద్ధి చేసి సూర్యదర్శనము చేయించును. చూడాకర్మ (పుట్టువెంట్రుకలు), తీయు సంస్కారమునకు కర్త నాయీబ్రాహ్మణుడు. నాయీబ్రాహ్మణుని దయచేతనే హిందూచిహ్నమగు శిఖ హిందువుల తలమీద నేటివరకు ప్రకాశించుచున్నది. ప్రకాశించును. నాయీబ్రాహ్మణుడు ముండన సంస్కారము ముందుగా చేయుటచేతనే బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యాదులు ఉపనయన సంస్కారమున కర్హు లగుచున్నారు. గురుకులము నుండి విద్యాధ్యయనము ముగించి స్వగృహమునకు మరలు సమావర్తనసంస్కారము—అనగా వేదాధ్యయనానంతరము వివాహనిమిత్తము గురునాజ్ఞ పొందుట, నాయీబ్రాహ్మణుడు క్షౌరము చేయనిచో జరుగనేరదు. స్నాతకు డనబడు నాయీబ్రాహ్మణుడు క్షౌరము చేయనియెడల వరుడు వివాహమాడుట కయోగ్యుడుగా నుండును. గృహస్థరూపరాజ్యమునకు రాజైన వరునకు వివాహసమయమునందుగాని, అంతకుముందుగాని ఈ నాయీబ్రాహ్మణుడే మకుటమును ధరింపజేయును దీనిని రాజపురోహితకార్య మందురు. నాయీబ్రాహ్మణునిచే మొదట ముండన సంస్కారము జరుగకపోయినయెడల సన్యాసి సన్యాసి పదార్హుడు కాజాలడు. మధ్యపరగణాలలో నాయీబ్రాహ్మణునిచే ముండనసంస్కారము చేయబడినచో శవము కూడ కాల్చబడుట (ముక్తిని పొందుట) లేదు. నాయీబ్రాహ్మణుడు భద్రాకరణము చేయుటచేతనే తలకొరివిపెట్టినవారు పవిత్రులగుచున్నారు. నాయీబ్రాహ్మణుడు బ్రాహ్మకవిధవలకు క్షీరము చేయనిచో వారు పవిత్రులు గాజాలరు. ముండన సంస్కారము జరుగనివారిచేతి భోజనపానీయముల నెవరును ముట్టరు. నాయీబ్రాహ్మణుడు ముండన సంస్కారము చేయనియెడల గోహత్యా బ్రహ్మహత్యాది పాతకులు, పతితులు, వేలకొలది గంగాస్నానములు చేసినను, వందలకొలది చాంద్రాయణవ్రతములు చేసినను, కోట్లకొలది బ్రాహ్మణ సంతర్పణములు జేసినను, పవిత్రులు కాజాలరు. కాబట్టి నాయీబ్రాహ్మణులు పరమపవిత్రులనియు, యజ్ఞయాగాదులు చేయించు యాజ్ఞికులనియు, సిద్ధాంత మగుచున్నది.

"యజ్ఞస్య మాత్రాం విమిమీతే
ఏకో అధ్వర్యుః"—నిరుక్తము.

అధ్వర్యుడనగా యజ్ఞసామగ్రిని సమకూర్చి జాగ్రత్తగా నుంచువాడు. ఈకార్య మిప్పటికిని నాయీబ్రాహ్మణులే చేయుచున్నారు. సమిధాది హోమసామగ్రినంతయు ఏకత్రితము చేయుట, వేదిని నిర్మించుటమొదలగు యజ్ఞసంబంధకార్యములన్నియు యజ్ఞశాలలో నాయీబ్రాహ్మణుడే చేయుచు యజ్ఞము ప్రారంభించిననాటనుండి పూర్తియగునరకు యజ్ఞశాలలో హోమవేదికవద్దనే యుండును. పురోహితుడుగాని, ఋత్విజుడుగాని, యెచ్చటనైన పొరబడినచో నట్టి పొరపాట్లను వారికి తెలియజేయుచు, చక్కబెట్టుచుండును. ఏలయన అధ్వర్యుడు (నాయీబ్రాహ్మణుడు) "అధ్వరస్య నేతా" యజ్ఞమునకు నాయకుడు. అనగా యజ్ఞమును సక్రమముగా చేయించువాడు అని నిరుక్తమున యాస్కాచార్యులవారు నుడివియున్నారు. మఱియు—

"బ్రహ్మైకో జాతే జాతే విద్యాం వదతి"
—నిరుక్త ఉపోద్ఘాతము. 1-7.

అనగా యజ్ఞమునం దెచ్చటనైన పొరపాటు జరిగినచో దానిని తెలిసికొని హోత మొదలగు వారికి తెలియజేసి సవరించుట బ్రహ్మయొక్క పని. ఈ బ్రహ్మ చేయు కార్యములు నాయీబ్రాహ్మణుడు చేయును.

సంయుక్త, పంజాబు, బెంగాలు మొదలగు ప్రాంతములందు అచ్చటచ్చట స్వకులపురోహితుడు దొరకనపుడు వివాహాదికార్యములు నాయీబ్రాహ్మణులే చేయించెదరు. స్వానుభవము.

నాయీబ్రాహ్మణులచే వండబడిన పక్వాన్నాది సకలపదార్థములను సర్వవర్ణములవారు గ్రహించుచున్నారు. మరియు వేశ్యాదుల యిండ్లలో వంటచేయువారుగా నున్నటు లే బ్రాహ్మణక్షత్రియాదుల గృహములలో వివాహాది శుభకార్యములందు సకలపదార్థములు నాయీబ్రాహ్మణులే చేయుదురు. పోషకుడు వండినను ముట్టనటువంటి కన్యాకుబ్జబ్రాహ్మణులీనాయీబ్రాహ్మణులచే వండిన పదార్థములు నిశ్శంకగా భుజింతురు. నాయీ పాండ్యా లు-వీరిని బ్రాహ్మణ నిర్ణయ తేఖకులు కూడ బ్రాహ్మణులలో నొకశాఖగా నిర్ణయించిరి. వీరు పూర్వకాలమునుండియు నాయీబ్రాహ్మణులతో వివాహాది సంబంధ బాంధవ్యములు కలిగియున్నారు. ఈ నాయీ పండాలచే రచింపబడిన పంచాంగము లిప్పటికిని మిక్కిలి గౌరవింపబడుచున్నవి. వీరిలో నాయీ పండాలలో కొందరు క్షౌరకర్మ చేయుచున్నారు. వీరు బ్రాహ్మణవర్ణస్థులే ననియు స్పష్టముగా సిద్ధాంత మగుచున్నది. కొన్నిచోట్ల జందెములు వేసుకొను నాచారము లేకపోయినను "ఏకదేశవికృత మనన్యవత్" అను న్యాయాను సారము నాయీబ్రాహ్మణులయొక్క బ్రాహ్మణత్వమున కేవిధమైన కొరత గలుగనేరదు. నాయీ బ్రాహ్మణులయొక్క యజ్ఞోపవీతము తెప్ప డంతరించినది స్థలాభావముచే నిచట నొకటి రెండు విషయములుమాత్రమే సూచించుచున్నాడను. వానితో సారాసారగుణ గ్రహణపారీణు లందరు గ్రహించగలరు. "నాయీబ్రాహ్మణు లనఃపతితులగుట జన్మజాతిబంధనములతో ప్రారంభమై బౌద్ధులకాలమున జందెముల దిగనాడి, యవనులకాలమున దుర్గతిపాలయిరి."

## జాలిగుండె

(11 వ పేజి తరువాయి)

లంటే అయిదు వేలైనా కట్నం మియ్యాలి. పైన ఎంతలేదన్నా కట్నానికి తగ్గ హోదాగా పెళ్లి చేయాలి.

అయిద్దరు పిల్లలు ఏడాది తేడా వాళ్లే కనుక వాళ్లిద్దరి పెళ్లి ఒకటి రెండేళ్లలో జరిపాడు. వారి పెళ్లికి పదిహేనువేలు అప్పు చేశాడు నలుగురు అయిదుగురిదగ్గర. షేరు కంపెనీ వుండడమువలన అప్పు తేలికగానే పుట్టింది అప్పుచేసి కూతుళ్ల పెళ్లిళ్లు వైభవోపేతంగా జరిపాడు. అల్లుళ్లకి కట్నము.. అలకపాన్పువరములు.. ఆషాఢపట్టీల వైభవము.. అత్తగారిళ్లకు సారెలు.. అత్తగార్ల లాంఛనాలు, ఆడబడు చులాంఛనాలు అన్నీ సక్రమంగా జరిపాడు. అప్పుచేసి పప్పుకూడన్నట్లు అప్పుచేసి వూళ్లోవాళ్లందరికి పదివూటలు తృప్తిగా నాలుగు పిండివంటలతో భోజనము పెట్టాడు. వూళ్లో వాళ్లందరూ మెచ్చుకున్నారు—తను చేసిన వైభవానికి తను తెచ్చిన సంబంధానికి. వియ్యాలవారు పొంగిపోయారు తన సంబంధానికి.

అప్పు చేసిన సంతోషము తనకు రాను రాను తగ్గింది. రాను రాను అప్పు తీర్చడ మేలాగు అనేది పెద్ద సమస్య అయింది తనకు. ముందర అప్పుచేసిన కొత్తలో అనుకునేవాడు, అప్పు తీర్చలేకపోతానా అని. రెండేళ్ల లాభాలు లే వనుకుంటే, పోనీ మూడేళ్లు లాభాలు లేవనుకుంటే ఎక్కడ అప్పు అక్కడ తీరుతుంది అని. కానీ అనుకోవడము తప్ప మరింకేమీ చేయలేకపోయాడు తను. లాభాలు వున్నాయి చిట్టా పుస్తకాలలో. కానీ జాలిగుండె రాగి కానీ అయినా నిలవ చేయడానికి వీలు లేకుండా చేసింది. ముందతను నిర్లక్ష్యము చేశాడు. ఆ నిర్లక్ష్యపు పొరలు తన కళ్లను కప్పివేశాయి. పదిహేను వేలకి వడ్డీ పెరుగుతున్నా తను లెక్కచేయలేదు. అప్పులవాళ్లు కొంచెము ఒత్తిడి లేవదీసేటప్పటికి అప్పు తీర్చాలి అనే దుగ్ధ ఆరంభించింది. జాగ్రత్తగా ఖర్చు పెట్టి అప్పు తీర్చాలి అనుకొనేవాడు తను.

కాని రూపాయి నిలవచేయబోతే తిండికి లేనివాళ్లు, బట్టలకు లేనివాళ్లు, చదువుకి లేని వాళ్లూ కన్పిచేవాళ్లు ప్రాధేయపడ్తూ. వాళ్లకి ఆ రూపాయి వద్దు వద్దు అనుకుంటూనే జారిపోయేది. అనాథశరణాలయములకి, స్మారక నిధులకి సత్రాలకి, విరాళాల రూపకము తన జేబులోంచి రూపాయలు జారిపోయేవి. ఒక్క రూపాయి నిలవ చేయలేనివాడు అన్నివేల రూపాయలు ఎల్లాగు నిలవచేయగలడు తను?

జాలిగుండె తనికి అడ్డు పడ్తోంది. డబ్బు నిలవచేసి అప్పు తీర్చడానికి ఎప్పటి కప్పుడు ఎన్నిసార్లో హృదయపూర్వకముగా ప్రయత్నించాడు. కానీ ఆ బలహీనతను ప్రతిఘటించి తను ఓడిపోయాడు. తను అశక్తుడయ్యాడు. త్రాగుడు దాని స్నేహితులు నుంచి పూర్తిగా బయటపడడము ఎంత కష్టమో యిదీ అల్లాగే అన్పించింది తనకు.

తెరపు యిచ్చినట్టే యిచ్చి బాగా ఆకాశము మూసుకుపోయింది. కనబడ్డాడో, లేదో సూర్యుడు అప్పుడే మాయమయ్యాడు. ఆ మబ్బుతోపాటు చల్లని నీటిగాలి రయ్యిమంటూ వీస్తోంది. ఆరిపోయిన చుట్టని మళ్లా వెలిగించాడు. మళ్లా ఆలోచన పోయింది తన జీవితముగురించి.

అప్పులవాళ్లు రాను రాను ఒత్తిడి చేయసాగారు. పాపము వాళ్లుమటుకు ఎన్నాళ్లు అడుగుతారు. చిట్టచివరకు నెలరోజులలో మా అప్పు తీరుస్తారా? లేకపోతే మా అవస్థ మమ్మల్ని పడనిచ్చి మా పైకము రాబట్టుకోమంటారా అన్నవరకు అప్పులవాళ్లు వెళ్లారు. ఏం చేస్తాడు తనుమటుకు-అప్పు తీర్చాలి ఏమయినాను.

ఆపదలన్నీ కలసి కట్టుగా వస్తాయి. తన షేరు కంపెనీ లాభాలు తగ్గసాగాయి. అప్పు తీర్చాలంటే షేరు కంపెనీని అమ్మేసుకోవాలి. అమ్మేసుకుంటే తన సంసార మెల్లా గడుస్తుంది? పెద్దకుర్రాడు డాక్టరు చదువుతున్నాడు. డాక్టరు డిగ్రీ రావాలంటే యింకా మూడేళ్లు ఆగాలి. రెండవకొడుకు యింటరు సెకండియరులోకి వచ్చాడు. ఆఖరిఊతురు ఫోర్తుఫారములోకి వచ్చింది. పిల్లలచదువుకి నెలకు నూట ఏభయి ఖర్చు అవుతుంది. కుటుంబఖర్చుకి యింకొక నూటఏభయిరూపాయ లవుతుంది. తనే షేరు కంపెనీ అమ్ముకుంటే నెలకు మూడు వందలు వచ్చే ఉద్యోగము ఏభయిఏళ్లవారికెవ రిస్తారు?

కోర్టు కెక్కకుండా అప్పు తీర్చాలి అంటే కంపెనీని అమ్మేయాల్సిందే. మానహాని కాకుండా వుండాలంటే తను షేరుకంపెనీని అమ్మేయాలి. ఎల్లాగూ అమ్మక తప్పదు. మర్యాదగా ముందే అమ్మేసుకుంటేనే మంచిది అని అనుకున్నాడు తను.

షేరుకంపెనీని అమ్మేసుకున్నాడు అప్పు తీర్చడానికి. అంతేకాదు, పెళ్లాము నగలిని అమ్మేశాడు. అప్పు తీరింది. తన చేతి కేం మిగలలేదు.

౪

వాన ఎక్కువయింది. కుంభపోతగా కురుస్తోంది. కుటుంబపోషణమునకు పిల్లలు తమ చదువు మానకోవాల్సి వచ్చింది. తన జాలిగుండె మూలముగా తన పిల్లలు తమ కలలిని ఆశయాల్ని చంపుకోవల్సి వచ్చింది. అవును. దీనికంతకూ తనే బాధ్యుడు.

తనబిడ్డలు చదువు మానుకుని ఉద్యోగాలు చేయుడము పూలు అమ్ముకున్న వూళ్లో కట్టెలమ్ముకున్నట్లు వుంది. తను ముందర కట్టెలమ్మినవాడే. కానీ ఆ అలవాటు తనకు తప్పిపోయింది యిప్పుడు మళ్లా కట్టెలమ్ముకోవడమంటే తన కెబ్బెట్టుగా వుంది.

కట్టుకున్న పెళ్లాం వచ్చి అంటుంది "వూళ్లో గాడిద లందరికీ చదువు అబ్బింది. చివరకు తమ అబ్బాయిల దగ్గరకు వచ్చేటప్పటికి కాళ్లు పారజాపే"రంటూ కొడుకు. లంటారు "డాక్టరు ప్యాసయివస్తే నేను నెలకు వెయ్యిరూపాయలు కళ్ల జూసేవాడ్ని.. యిప్పుడు నీమూలాన ఎనభై రూపాయల గుమాస్తాగిరీ ఏడ్వవలసి వచ్చిం"దని. ఒకరు నేను యింజనీరునయి నెలకి వేలు సంపాదించేవాడ్ని. నీమూలానా ఏభయిరూపాయలే గతి అయ్యాయి అని యింకొకరు.. మా వుసురు కొట్టకపోతుందా అని అందరూ అనేవాళ్లు.

తనచేతి యిదివరకు వేలను వెర్రిగా డబ్బు ఖర్చుపెట్టవద్దని సలహా చెప్పడానికి వచ్చి అవమానపడ్డవారు అవకాశము చిక్కింది కనుక ఆ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకొని అతన్ని దెప్పేవాళ్లు. "అయిందా నీపని! మేము ఎన్నిసార్లు చెప్పలేదు? నువ్వు వింటావుటయ్యా? ...వూళ్లో అందరి యోగక్షేమాలు నీ కెందుకయ్యా...పాపము వాళ్లు నీమూలాన చదువు మానుకోవలసివచ్చింది...అనుభవించు; చేసుకున్నంతా అనుభవించు" అంటూ. లోకము దృష్టిలో యిప్పుడు తను కాజెమ్మ...అసమర్థుడు..... తన వియ్యాలవారు యిపుడు తము ఫలానివారి వియ్యంకు లని చెప్పుకోవడాని సిగ్గుపడ్తున్నారు. వీలైనప్పుడెల్లా చెప్పుతున్నారు. రాళ్లు రువ్వడానికి అవకాశము చిక్కితే ప్రతివాడు రాళ్లు రువ్వేవాడే యీలోకములో.

తనని దెప్పుతూ...నిందిస్తూ తన మిత్రులు పరిచితులు ఆప్తులు సంతోషము పొందుతున్నారు. తను ఏకాకి. తనకు సానుభూతి చూపించేవాళ్లు లేరు. తను చేసిన నేరము గొప్పదే. ఆ నేరమయినా తను కష్టాలనుభవించడము వాటి స్వరూపము కళ్లార చూడడమువలన కలిగిన ఫలితము. తనకే కనుక ముందరే తిండానికి తిండి కట్టడానికి బట్ట, వుండడానికి యిల్లు వున్నట్లయితే తను యింతగా సానుభూతి సహకారాలు చూపించగలిగేవాడే కాదు. కానీ తన కర్మ మిల్లాకాలింది.

యింతలో పెళ్లాము లోపలినుంచి "పిలిచినా వినిపించుకోరేల? ఏం రాచకార్యము? యింకా వూళ్లో వెధవల విషయమేనా? తిండికి దయచేయవచ్చు" అని అంది.

కేశవులు లేచి నిట్టూర్పు విడచి చుట్ట పారేసి లోకమును నేను అర్థముచేసుకోలేదు, నన్ను లోకము అర్థము చేసుకోలేదు అన్నాడు దీనముగా.

——